కొల్చారం : రంగంపేట పీఏసీఎస్ కేంద్రంలో ఆరబోసిన ధాన్యం కుప్పలు

ధాన్యం కొనుగోలు సరే... గన్నీ బ్యాగుల కొరత.. నిలిచిన రవాణా

తరలింపు ఎప్పుడో..?

■ చిలిపిచెడ్, కొల్చారం మండలాల్లో ఇబ్బందులు పడుతున్న రైతులు

చిలిపిచెడ్ (కొల్చారం), ఏప్రిల్ 14: కొల్చారం, చిలిపిచెడ్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఏసీఎస్ సీఈవోలు, ఐకేపీ సిబ్బంది ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించారు. కానీ రైస్‌మిల్లులకు ఎప్పుడు తరలిస్తారోనని రైతులు ఎదురుచూస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించి వారం రోజులు గడిచినా ఇప్పటికీ ఒక్క బస్తా కూడా తూకం వేయలేదు. రైస్‌మిల్లులకు తరలించలేదు. గన్నీ బ్యాగుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం అకాల వర్షాలకు తడిసి ముద్దవుతున్నదని ఆందోళన చెందుతున్నారు. దీంతో మరింత నష్టం జరుగక ముందే అధికారులు స్పందించి ధాన్యం త్వరగా తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంలో రంగంపేట పీఏసీఎస్ సీఈవో నవీన్‌ను వివరణ కోరగా.. త్వరగా ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తామన్నారు. ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్‌లో శుభ్రం చేయాలని తెలిపారు.

కొల్చారంలో రోడ్డుపై వర్షానికి తడిసిన ధాన్యం


ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

తూకంలో పారదర్శకంగా ఉండాలి

■ కలెక్టర్ రాహుల్‌రాజ్
■ మాచవరం పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

మెదక్, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ) : ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, గ్రేడ్ ఏ రకానికి రూ.2203, బీ రకానికి రూ.2183 మద్దతు ధర నిర్ణయించినట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మాచవరం పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో అధికారులతో ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. కేంద్రంలో బుక్స్ నిర్వహణ, తేమ శాతం చూడటం, గన్నీ బ్యాగులు, వసతులపై కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. రైతులు అహర్నిశలు కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించి ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిగా నిలిచేలా కొనుగోలు కేంద్రం అధికారులు, మండల అగ్రికల్చర్ అధికారులు, మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి తేమశాతం చూసిన తర్వాత మిల్లర్లకు పంపినప్పుడు మద్దతు ధర లభిస్తుందన్నారు. కలెక్టర్‌తో జిల్లా కోఆపరేటివ్ అధికారి కరుణ, అధికారులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో దుర్గమ్మ నామస్మరణ

పూజలు అందుకుంటున్న వనదుర్గామాత

పాపన్నపేట, ఏప్రిల్14: ఏడుపాయల వనదుర్గా భవానీమాత సన్నిధిలో ఆదివారం పెద్దఎత్తున భక్తులు దుర్గామాతను దర్శించుకుని పూజలు చేశారు. భక్తులు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి దుర్గామాతను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన, బోనాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి, సిబ్బంది రవివీర్‌కుమార్, సూర్యశ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నర్సింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్ ఏర్పాట్లు చేశారు. వేద పండితులు శంకరశర్మ, పార్థివశర్మ, మురళీధర్, రాజశేఖర్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సై నరేశ్ సిబ్బందితో కలిసి బందోబస్తు చర్యలు చేపట్టారు.

క్యూలో భక్తుల సందడి

భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

భక్తులకు ఆశీర్వాదిస్తున్న శాంతయ్య

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 14: భక్తులతో మెదక్ చర్చి కిటకిటలాడింది. ఆదివారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఏసయ్య నామస్మరణలతో చర్చి హోరెత్తింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రార్థనల్లో భక్తులు ఏసయ్యకు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులనుద్దేశించి ప్రేసిబెటరీ ఇన్‌చార్జి శాంతయ్య దైవ సందేశం వినిపించారు. ప్రార్థనల అనంతరం పాస్టర్లు భక్తులను ఆశ్వీరదించారు. ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు సంపత్, సువన్ డగ్లస్, సంశాన్ సందీప్, జాన్సన్, నోబుల్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు



అణగారిన వర్గాల జీవితాల్లో వేగుచుక్క

కలెక్టరేట్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

■ అంబేద్కర్‌కు నివాళులర్పించిన కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్,ఏప్రిల్ 14(నమస్తే తెలంగాణ): అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగు నింపేందుకు అనేక సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఎస్సీ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, బీసీ సంక్షేమశాఖాధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను ఆర్యవైశ్య సంఘం చేగుంట మండల ప్రధాన కార్యదర్శి రఘురాములు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు పరంజ్యోతి, సంఘ సభ్యుడు రాజేశ్వర్‌గుప్తా ఆదివారం రామాయంపేటలో కలిశారు. - చేగుంట, ఏప్రిల్ 14

రోడ్లపై ధాన్యం ఆరబెడితే కేసులు

రామాయంపేట ఎస్సై రంజిత్

రామాయంపేట, ఏప్రిల్ 14 : రోడ్లపై ధాన్యం పోసి ప్రమాదాలకు కారణమవుతున్నవారిపై కేసులు పెడతామని ఎస్సై రంజిత్ హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని ఇంటివద్దే నూర్పిళ్లు చేసుకోవాలన్నారు. ఆదివారం రామాయంపేట హైవేపై ధాన్యం ఆరబోసిన కుప్పలను తొలిగించి, అక్కడే ఉన్న రైతులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. రోడ్లపై నూర్పిళ్లతో వాహనదారుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయన్నారు. రోడ్లపై ధాన్యం కనిపిస్తే తీసుకెళ్లడంతోపాటు, ఆరబోసిన రైతులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్సైతో పాటు సిబ్బంది ఉన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోసిన రైతులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై రంజిత్

ధాన్యం కుప్పపై ఉన్న రాయిని తీసేస్తున్న కానిస్టేబుల్

ప్రపంచానికే ఆదర్శం భారత రాజ్యాంగం

నర్సాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

■ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, ఏప్రిల్ 14 : అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శమని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. నర్సాపూర్‌లోని చిల్డ్రన్స్ పార్కులో అంబేద్కర్ 133వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొప్ప రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. రాజ్యాంగంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన మహానుభావుడని కొనియాడారు. అంబేద్కర్ ఓ కులానికి, మతానికి చెందినవాడు కాదని, అందరివాడని అభివర్ణించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, నాయకులు సత్యంగౌడ్, కౌన్సిలర్ రామచందర్, సూరారం నర్సింహులు, గోపి, తొంట వెంకటేశ్, భిక్షపతి, శ్రీనివాస్‌యాదవ్, ఆంజనేయులుగౌడ్, వీరేశం, రింగుల ప్రసాద్, సీపీఎం నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చేగుంట, ఏప్రిల్14: రోడ్డు ప్రమాదంలో కాలు పోగుట్టుకున్న పోతాన్‌పల్లికి చెందిన తలారి సత్తవ్వకు దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

రామాయంపేట, ఏప్రిల్ 14: సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర గొప్పదని ఆర్థికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఆదివారం రామాయంపేటకు వచ్చిన ఆయన ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, మాజీ ఎంపీపీ రమేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామచందర్‌గౌడ్, ముత్యంరెడ్డి, కౌన్సిలర్ చిలుక గంగాధర్, దేమె యాదగిరి, బైరం కుమార్, అల్లాడి వెంకటి, సుంకోజు దామోదర్, చిలుక స్వామి, పుట్టి అక్షయ్‌కుమార్, డాకి స్వామి, కుమార్‌సాగర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, సంఘమేశ్వర్, ఎనిశెట్టి సంతోష్, అశోక్, రవీందర్, తోట కిరన్, రాజు, లక్ష్మిపతి, తోట శ్రీనువాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్‌రావుతో ఆర్యవైశ్య సంఘం నాయకులు

రామాలయంలో ఎమ్మెల్యే పూజలు

రామాయంపేట మండలం డి.ధర్మారం గ్రామంలో కల్యాణ రామచంద్రస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రావు దర్శించుకున్నారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సన్మానించింది. ఎమ్మెల్యే వెంట పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సుప్రభాతరావు, గ్రామస్తులు ఉన్నారు.

అంబేద్కర్ ఆదర్శప్రాయుడు

మెదక్ మున్సిపాలిటీ : ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

■ జిల్లావ్యాప్తంగా అంబేద్కర్ 133వ జయంతి

ఆర్థికంగా, సామాజికంగా ఎంతో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మేధావి అంబేద్కర్ అని ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని, సామాజిక అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాలోని మండలాలు, గ్రామాలు, ఊరూ వాడల్లోని ఆయన విగ్రహాలు, చిత్రపటానలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- న్యూస్ నెట్‌వర్క్, మెదక్, ఏప్రిల్ 14

చేగుంటలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, కాంగ్రెస్ నేత నవీన్‌కుమార్

రామాయంపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

కొల్చారంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

టేక్మాల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆదర్శ యూత్ సభ్యులు


శివ్వంపేటలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

రామాయంపేట, ఏప్రిల్ 14: ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక శకట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రామాయంపేట అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. 1944 ఏప్రిల్ 14న ముంబైలో జరిగిన అగ్నిప్రమాదంలో 66మంది సిబ్బంది వీరమరణం పొందారు. వారి స్మారకార్థం ప్రతి ఏడాది ఏప్రిల్ 14న రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి నివాళులర్పిస్తారు. ఆదివారం రామాయంపేటలోని ఫైర్‌స్టేషన్‌లో సిబ్బంది వీరమరణం పొందిన వారికి నివాళులర్పించారు. వారం రోజులు ప్రభుత్వ పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలు జరుగకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో ప్రాక్టికల్‌గా చేసి చూపిస్తారని తెలిపారు. కార్యక్రమంలో స్వామిరెడ్డి, చంద్రాగౌడ్, నవీన్‌గౌడ్, నవీన్, సిద్ధిరాములు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ..

యువకుడి మృతి

రామాయంపేట, ఏప్రిల్ 14: రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన రాగి ధర్మపురి (38) ఎల్కతుర్తి రోడ్డు పక్కనున్న డ్రైనేజీలో పడి తీవ్రగాయాలై గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. అక్కడ ఆరు రోజులుగా చికిత్స పొందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మృతుడు రాగి ధర్మపురి (ఫైల్)

ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, మెదక్
O.S. No.59 of 2024

దిగువ వారి మధ్య:
1. నాయకుని లక్ష్మి
2. నాయకుని సతీష్ కుమార్
3. తోడేటి వాణి ...వాదులు
మరియు
1. తహశీల్దారు, మనోహరాబాద్ మండలం, మెదక్ జిల్లా.
2. సంబంధీతులు అందరు (REM లో) ...ప్రతివాదులు

దిగువ వారికి,
సంబంధీతులు అందరు,
పై వాదులు **నాయకుని సురేందర్** యొక్క న్యాయవారసులుగా ప్రకటించుట కొరకు పై కేసు దాఖలు చేశారు, పై కేసు సాధారణ ప్రజల నుండి అభ్యంతరాలు కోరుటకు 06-05-2024న వాయిదా వేయబడినది, ఆ విషయమై ఎవరైనా అభ్యంతరం తెలుపదలచినట్లయితే, వారు స్వయంగా కానీ లేదా తగు అధికారంగల న్యాయవాది ద్వారా కానీ 06-05-2024న ఉ. 10.30 గం.కు మెదక్ వద్ద గౌరవనీయ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గారి సమక్షంలో హాజరు కావలెను. లేనిచో అట్టి విషయంపై చట్ట ప్రకారం న్యాయస్థానానికి లభించు ఆధారాలు, నివేదిక ప్రకారం న్యాయస్థానం వారు ముందుకు సాగుతారు.

// న్యాయస్థానం ఉత్తర్వు మేరకు //
బి. శ్రీనివాస్, న్యాయవాది
తూప్రాన్, మెదక్ జిల్లా.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

PLOT FOR SALE
★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్డు, SBI దగ్గర, 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 8143366630, 9989554915
NT-115

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.